విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 23 జూన్ 2025 8 పేజీలు

సీపీఐ బలోపేతంతోనే వామపక్షాల ఐక్యత

- ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి
- స్థానిక సమస్యలపై దృష్టి సారించటంతోనే పార్టీ బలోపేతం
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు
- రెండవ రోజు సీపీఐ ప్రకాశం జిల్లా మహాసభలు విజయవంతం

విశాలాంధ్ర-దర్శి : సీపీఐ బలోపేతంతోనే వామపక్షాల ఐక్యత పెరుగుతుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సీపీఐ ప్రకాశం జిల్లా మహాసభలు జిల్లాలోని దర్శి పట్టణంలో ఆదివారంతో ముగిశాయి. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా యాసిన్, లక్ష్మి, రమేష్‌లు వ్యవహరించారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా హాజరైన ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రజలను సమీకరించి, ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించడం ద్వారా పార్టీ వేగంగా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఆగస్టు నెలలో ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటికి సీపీఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలు వెళ్లాలి అన్నారు. సోషల్ మీడియాని వినియోగించుకొని రాష్ట్ర మహాసభల ఆవశ్యకత, రాష్ట్ర మహాసభలలో

మిగతా 7 లో ...

సైక్లింగ్ విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - చీరాల : చీరాల సైక్లింగ్ ఛాంపియన్షిప్-2025 విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. చీరాల మండలం వాడరేవు గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చీరాల సైకిల్ ఛాంపియన్షిప్ రేస్-2025లో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ రేసులో 60 కిలోమీటర్ల విభాగంలో విజేతలు కర్నాటక రాష్ట్రం నుండి వచ్చిన సిద్ధార్థలింగ్ రూ.1,00,000 గెలుచుకున్నారు. ఢిల్లీ రాష్ట్రం నుండి వచ్చిన అర్షద్ ఫరీద్ రూ.50,000, కర్నాటక రాష్ట్రం నుండి వచ్చిన నవీన్ రూ.30,000, మహారాష్ట్ర రాష్ట్రం నుండి వచ్చిన సంజయ్ పటేల్ రూ.20,000, కేరళ రాష్ట్రం నుండి వచ్చిన సుదేవ్ ఎంబి రూ.10,000, కర్నాటక రాష్ట్రం నుండి వచ్చిన బాసు ఎంటి రూ.10,000, కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన వరుణ్ రూ.5,000 గెలుచుకున్నారు. 20 కిలోమీటర్ల విజేతలుగా తమిళనాడు రాష్ట్రం నుండి వచ్చిన ఎస్.అబ్రహాం రూ.50,000, రాజా పాండి రూ. 30,000, మహారాష్ట్ర రాష్ట్రం నుండి వచ్చిన సోహెల్ రియాజ్ రూ.20,000 గెలుచుకున్నారు. విజేతలకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, చీరాల టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్‌లు బహుమతుల ప్రదానోత్సవం చేశారు. చీరాల

మిగతా 7 లో ...

23న పూల సుబ్బయ్య వర్ధంతి సభ 2 లో..

పేద విద్యార్థులకు రూ.25 లక్షల ఉపకారవేతనాలు అందజేత

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని వంద మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 25 వేలు వంతున ఉపకారవేతనాలు అందజేశారు. ఒంగోలులోని సాయి ఐటిఐ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు హాజరయ్యారు. విద్యార్థులకు స్కాలర్షిప్పులను దామచర్ల చేతుల మీదుగా అందజేశారు. కామని విజయ్ కుమార్, కామని బాల మురళి సోదరులు వారి వ్యాపారానికి సంబంధించి సిఎస్ఆర్ నిధుల నుండి పది లక్షల రూపాయలను, భగీరథ కెమికల్ అధినేత లింగమనేని వెంకట్రామయ్య లక్ష 50 వేల రూపాయలను మనం అంజయ్య మరో 50 వేల రూపాయలు, గొట్టిపాటి ఆంజనేయస్వామి 50 వేల రూపాయలు, గుమ్మళ్ల సురేష్ బాబు 25 వేల రూపాయలు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం విరాళంగా అందజేశారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు 20 మంది కమ్మ విద్యార్థిని విద్యార్థులకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవ సంఘం ఉమ్మడి భాగస్వామ్యంతో ఉచిత విద్య, వసతిసౌకర్యం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం భాగస్వామ్యంగా ఐదు లక్షల 50 వేల రూపాయలను దామచర్ల జనార్దన్ రావు చేతుల మీదుగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి

మిగతా 7 లో ...

వైసీపీ హయాంలో క్రీడారంగం నిర్వీర్యం

ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రం ప్రారంభం

- కూటమి ఏర్పడిన ఏడాదిలోనే యుద్ధప్రాతిపదికన క్రీడాభివృద్ధికి శ్రీకారం
- ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి మరో రూ.25 లక్షలు
- కేవీకే అభివృద్ధికి శాప్ చైర్మన్ కృషి ప్రశంసనీయం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- 2029 నాటికి రాష్ట్రంలోని 132 క్రీడావికాస కేంద్రాలను పూర్తిచేస్తాం
- ఎమ్మెల్యే సహకారంతో పర్చూరు క్రీడాకారుల పదేళ్ల కలను సాకారం చేశాం
- శాప్ చైర్మన్ రవినాయుడు

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరులోని ఎన్టీఆర్ క్రీడ వికాస కేంద్రాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు ఆదివారం క్రీడాకారుల హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. గతంలో 2014 నుండి 2019 సంవత్సర కాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2.25 కోట్లలతో నిర్మించిన స్టేడియంను గత వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్టేడియంకు మరమ్మతులు నిర్వహించి క్రీడా స్టేడియంను ప్రారంభించారు. క్రీడాకారులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, శాప్ చైర్మన్ రవి నాయుడులకు ఘన స్వాగతం పలికారు. షటిల్ కోర్టును పంపించిన వారు కొద్దిసేపు షటిల్ ఆడి క్రీడాకారులను క్రీడాభిమానులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో యువతను గంజాయి డ్రగ్స్‌లకు బానిసలు చేశారని

మిగతా 7 లో ...

విశాలాంధ్ర epaper.visalaandhra.com సోమవారం 23 । జూన్ । 2025

23న పూల సుబ్బయ్య వర్ధంతి సభ

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన వెలిగొండ ప్రాజెక్టు ఉద్యమ నేత, కష్ట జీవుల సమస్యల పరిష్కారం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో చేరి తుదిశ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన అమరజీవి పూల సుబ్బయ్య 38వ వర్ధంతి సభ ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే నాసరయ్య, పూల సుబ్బయ్య కుటుంబ సభ్యులు తదితరులు హాజరుకానున్నారు. కావున ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, పూల సుబ్బయ్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎస్ కె ఖాసిం ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు.

సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో పాత వస్తువుల కొనుగోలుకు కొటేషన్స్ ఆహ్వానం

– జిల్లా సాంఘిక సంక్షేమాధికారి ఎన్.లక్ష్మా నాయక్

విశాలాంధ్ర -ఒంగోలు టౌన్ : ప్రకాశం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహములలో నిరుపయోగంగా ఉన్న పాత సామానులు కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారి నుండి కొటేషన్స్ ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి ఎన్.లక్ష్మా నాయక్ తెలిపారు. పాత సామానులు అనగా ఇనుము, స్టీల్, అల్యూమినియం, పాత పుస్తకాలు, ప్లాస్టిక్, ఇత్తడి మరియు రాగి కొనుగోలు చేయవలసి ఉంటుందని చెప్పారు. ఈనెల 23 నుండి 30 వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. ఐటమ్స్ వారిగా కొటేషన్స్ ఒకే దరఖాస్తులో సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు ఉప సంచాలకులు, సాంఘిక సంక్షేమశాఖ, ప్రగతి భవన్, ఒంగోలులో సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

24న కాంగ్రెస్ జిల్లాస్థాయి విస్తృత సమావేశం

విశాలాంధ్ర -తాళ్లూరు: ఈనెల 24న ఒంగోలు పీఏజీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్, దర్శినియోజక వర్గ సమన్వయ కర్త కైపు వెంకట క్రిష్ణా రెడ్డి కోరారు. జిల్లాలో తమ మండల పరధిలోని అన్ని కమిటీల బాధ్యులు, నాయకులు, జిల్లా అనుసంభ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల కోటేశ్వర రావు మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి వైఎస్ షర్మిల దిశా నిర్దేశం చేయటానికి వస్తున్నారని కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ విజయవంతం చెయ్యాలని కోరారు. అసంఘటిత కార్మికుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సుధీర్ వర్మ, ఉపాధ్యక్షుడు షేక్ రసూల్, అంకబాబు పాల్గొన్నారు.

గంగా భవానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర –తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన తాళ్లూరు మండలం సోమవరప్పాడు పరధిలోని గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు ప్రకాశ రావు, కామేశ్వర శర్మ, బాల రాజు, విజయలక్ష్మిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ ట్రస్టీ కొసనా గురు బ్రహ్మం, ఈఓ వాసు బాబు, ఆర్ ఏ ప్రసాదు భక్తులను కావలసిన సౌకర్యాలను పర్యవేక్షించారు.

'యువతపోరు'కు తరలిరండి

వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి దొంతిబోయిన జయభరత్ రెడ్డి

విశాలాంధ్ర - కర్లపాలెం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం తలపెట్టిన యువతపోరుకు యువత భారీ ఎత్తున తరలిరావాలని రాష్ట్ర వైసీపీ యువజన కార్యదర్శి దొంతిబోయిన జయభరత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో విద్యార్థులకు, యువతకు అనేక హామీలు ఇచ్చి ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నిర్వహించనందున బాపట్ల జిల్లా అధ్యక్షులు మెరుగ నాగార్జున, బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి సూచనల మేరకు సోమవారం ఉదయం 10గంటలకు బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రథం బజార్ వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కూ వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాని బాపట్ల నియోజకవర్గంలోనియువకులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పుస్తక పఠనంతో మేధోశక్తి

విశాలాంధ్ర - సంతమాగులూరు : విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, తద్వారా జ్ఞానం పెంపొందుతుందని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం సంతమాగులూరులోని శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. 12 మంది బాలబాలికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లైబ్రరీలో ఉన్న రకరకాల పుస్తకాలు చదివించారు. కథలు చెప్పి అందులోని నీతిని బోధించారు. అనంతరం యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. మన రోజువారీ దినచర్యగా యోగా సాధన చేయాలని సూచించారు.

వధూవరులకు తాండ్ర ఆశీస్సులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పొన్నూరు మువ్వా గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన చందోలు మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ దావూద్ కుమారుడు షేక్ షాహిద్ భాషా పర్వీన్ సుల్తానాల వివాహ వేడుకలలో మాజీ సైనిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికుల ప్రతినిధులతో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్, చెరుకుపల్లి అసోసియేషన్ అధ్యక్షులు టి.సుబ్బారావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మహమ్మద్ ఆయూబ్, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి,రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు ఎస్.ఎం సుభాని, డి.వెంకటేశ్వర్లు, రుక్మధరరావు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

ప్రాచీన కవిత్వ విశిష్టతను వెలికి తీసే గ్రంథం వ్యాసమంజుష

విశాలాంధ్ర - అద్దంకి : ప్రాచీన కవిత్వ విశిష్టతను వెలికి తీసే గ్రంథం వ్యాసమంజుష అని ప్రముఖ సాహితీ విమర్శకుడు బాలసుబ్రమణ్యం అన్నారు. తెలుగు సాహిత్యంలోని ప్రాచీన కవితామృతాన్ని నూతన నూతన దృక్పథంతో పరిచయం చేసే సాహితీ పరిశోధకుడు డివిఎం సత్యనారాయణ రచించిన వ్యాసమంజుష పుస్తక పరిచయ సభ మోటుపల్లి రామదాసు అధ్యక్షతన పుట్టం రాజు కళాక్షేత్రంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సాహితీవేత్తలు గాడేపల్లి దివాకర్ దత్తు ఆర్.వి రాఘవరావు జాగర్లమూడి ప్రతాప్ తమ లఘు పరిచయాలతో పుస్తకంలోని విశేషాలు వివరించారు. శ్రీనాధుని కనకాభిషేకం నుండి పాయసం ఎరుక చర్చకు దాకా ఈ గ్రంథంలోని శ్రీనాధుని ప్రాచీన కవిత్వాన్ని అత్యంత లోతుగా అధ్యయనం చేసి రచయిత పాఠకులకు అందించారన్నారు.రచయిత డివిఎం సత్యనారాయణను పుట్టమరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మ ట్రస్ట్ తరపున పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాహితీ కౌముది అధ్యక్షులు వారణాసి రఘురామ శర్మ, కార్యదర్శి పోలిరెడ్డి, కోశాధికారి చుండూరి మురళి సుధాకర్‌రావు,నిమ్మ రాజు నాగేశ్వరరావు, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, కూరపాటి రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

24న వైఎస్ షర్మిల ఒంగోలు రాక

డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 24వ తారీఖున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు రానున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా షర్మిల రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 24వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు నెల్లూరు నుండి ప్రకాశం జిల్లా పర్యటనకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమె రాకను పురస్కరించుకొని జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు కొన సాగుతున్నాయి, ఒంగోలు గుంటూరు రోడ్ లోని పీఏజీ కన్వెన్షన్ హాల్ లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి, అలాగే ఇతర రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పార్టీ సంస్థ గత నిర్మాణం పై విస్తృ స్థాయిలో చర్చ నిర్దేశం చేస్తారని రాష్ట్ర రాజకీయాలు దేశ రాజకీయాలు పై రాష్ట్ర రాజకీయాలకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా షర్మిలారెడ్డి దిశ నిర్దేశం చేస్తారని, రాష్ట్ర రాజకీయాలు, దేశ రాజకీయాలపై వారు మాట్లాడతారని సైదా తెలిపారు. జిల్లాలో వివిధ ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు భవిష్యత్తులో సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించనున్నట్లు సైదా తెలిపారు. ఈ సమావేశంలో కొండెపి, సంతనూతలపాడు, దర్శి నియోజకవర్గం సమన్వయకర్తలు శ్రీపతి సతీష్, దేవరపల్లి సుబ్బారెడ్డి, కైపు వెంకట కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ కూడలి నుండి రామ్ నగర్, నెల్లూరు బస్టాండ్, కలెక్టర్ కార్యాలయం, చర్చి సెంటర్, మిరియాల పాలెం సెంటర్, ట్రంక్ రోడ్, మస్తాన్ దర్గా సెంటర్, బాపూజీ కాంప్లెక్స్, అద్దంకి బస్టాండ్ మీదుగా, గుంటూరు రోడ్‌లోని పీఏజీ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారని ఆయన తెలిపారు. చర్చి సెంటర్లోని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తారని ఆయన తెలిపారు. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, టంగుటూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

170 మందికి 'శ్రీరామ్' ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-ఒంగోలు :
ఒంగోలు పట్టణంలోని చివుకుల వారి వీధిలో వాసవి క్లబ్ - ఒంగోలు మహిళా విజన్ మరియు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ ఉదయాస్తమ సేవలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ప్రముఖ ఎముకలు కీళ్ళ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ నిస్వార్థ సేవకు ప్రతీక అయినటువంటి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. వాసవి క్లబ్ ఎవరికి ఎటువంటి అవసరం వచ్చిన మేమున్నామంటూ ముందుకు వచ్చి తన సహాయ సహకారాలు అందిస్తుందని, ఐకమత్యానికి ప్రతీక గా నిలుస్తుందని తెలియజేశారు. అలాగే పేద ప్రజలకు ఉపాధి కల్పించడంలో తన వంతు పాత్ర పోషించి, ఆ కుటుంబాలని ఆర్థికంగా నిలబెడుతుందని తెలియజేశారు. వాసవి క్లబ్ తో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని , కొత్తపట్నం పల్లెపాలెం ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలో డాన్ టు డస్క్ ఉదయాస్తమ సేవలలో భాగంగా విద్యార్థులకు, షూస్, బెల్టులు ఇచ్చి ఆ విద్యార్థులని ఎంతగానో ప్రోత్సహించారని, అలాగే చాలా చోట్ల సిమెంట్ బెంచ్ లు బహుకరించారని అలాంటి గొప్ప సేవాభావం ఉన్న వాసవి క్లబ్ వారితో వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. వాసవి క్లబ్ ఒంగోలు మహిళా విజన్ అధ్యక్షులు కారం శెట్టి వెంకట సునీత మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు డాన్ టు డస్క్ ఇంచార్జ్ సిద్ధ సూర్యప్రకాష్ రావు ఆదేశాల మేరకు డాన్ టు డస్క్ ఉదయాస్తమ సేవలలో భాగంగా ఈ వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. వాసవి క్లబ్ సమాజసేవకు ఎల్లప్పుడూ ముందుగా ఉంటుందని తెలియజేశారు ఈ వైద్య శిబిరానికి సహకారం అందించిన శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ చాపల వంశీకృష్ణ మరియు డాక్టర్ చాపల శాంతకుమారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 170 మంది పాల్గొని వైద్య సలహాలు పొందారు, వీరికి ఉచితంగా బిపీ, షుగర్, హెచ్ బి ఏ 1సి, హెచ్.బి. పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.అలాగే ప్రతినెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బిపి షుగర్, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష,ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష,యూరిక్ ఆసిడ్, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా చేయబడును అని తెలియజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ పువ్వాడ నారాయణ, ఐ ఈ సి గార్లపాటి బ్రహ్మానందం, రీజినల్ చైర్మన్ చలువాది సత్యనారాయణ, అచ్యుతా శ్రీనివాసరావు,వాసవి క్లబ్ ఒంగోలు మహిళా విజన్ సెక్రటరీ ఆత్మకూరి శ్రావ్య, ట్రెజరర్ మాడిశెట్టి భవాని,అరవింద లక్ష్మి, చలువాది కవితా రాణి, చక్క ప్రవీణ, వాసవి క్లబ్ సభ్యులు బద్రీ నారాయణ గారు, దాచేపల్లి రవి, ఏ సాయి సిద్దు, దేవతి రవికుమార్, మరియు జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, రజనీకాంత్ పాల్గొన్నారు.

ఏఐటీయుసీ అధ్యక్షులుగా శ్రీనివాసరావుని బాధ్యతలను నుంచి తొలగింపు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల నియోజకవర్గ ఏఐటీయుసీ అధ్యక్షులుగా కొనసాగుతున్న సన్నుమూరి శ్రీనివాసరావుని ఏఐటీయుసీ నుంచి తప్పించడం జరిగినదిని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయుసీ కార్యక్రమాలకి వ్యతిరేఖంగా పని చేయడం వలన ఆయనను పూర్తిగా నిలిపి వేశామన్నారు. ఏఐటీయుసీ ఏర్పడి దాదాపుగా 104 సంవత్సరాలు అయింది అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా దేశవ్యాప్తంగా కార్మిక సమస్యలపైన ప్రజాసంఘాలుగా అనేక కార్మిక సంఘాల సమస్యల్ని పరిష్కరించిదన్నారు. భారతదేశంలో కార్మిక చట్టాన్ని రూపొందించి అనేక ఉద్యమాల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి హక్కులను సాధించినటువంటి ఘనత ఏఐటీయుసీ కే దక్కుతుందన్నారు.కార్మికులు కష్టపడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని ఈనాటి ప్రభుత్వం అన్ని చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి

దేశం అంతా కూడా 8 గంటల పనిదినం సాధించుకున్న టువంటి చట్టాన్ని 10 గంటలుగా ప్రవేశ పెట్టబోతున్నా విధానాన్ని అందరం కూడా వ్యతిరేకించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు కూడా క్యాబినెట్ తీర్మానం చేసి 10 గంటలు పని చేయాలని చెప్పేసి అదే విధంగా స్త్రీలు కూడా రాత్రి సమయాల్లో షిఫ్ట్ డ్యూటీలు తప్పకుండా చేయాల్సిందేనని ఒక నిర్ణయం తీసుకోవడం కూడా అది చాలా బాధాకరమైన విషయమన్నారు.స్త్రీలు నైట్ షిఫ్ట్ చేయడం అనేది సరైన పద్ధతి కాదని,ఉదయం 8 నుంచి రాత్రి 9 వరకు చేయవచ్చు కాని బలవంతంగా నైట్ డ్యూటీలు చేయాలని చెప్పేసి ఒక నిబంధన తీసుకురావడం అనేది అత్యంత దారుణమైన విషయం దీన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్,పి.ఫణి పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నిర్మూలనే జన విజ్ఞాన వేదిక లక్ష్యం

డా. కొల్లా నాగేశ్వరరావు

విశాలాంధ్ర-పామూరు : జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా 18వ మహాసభలు పామూరు పట్టణంలోని మయూరి ఫంక్షన్ హాల్ నందు షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన ఆదివారం జరిగినవి. ఈ మహాసభల సందర్భంగా జాతీయ జెండాను పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు ఆవిష్కరించారు. మహాసభలో జన విజ్ఞాన వేదిక జాతీయ సలహాదారుడు మియా పాడిన పాటలు నాయకులు కార్యకర్తలు ఆలోచింపజేశాయి. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక జాతీయ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో సైన్స్ ,టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ ఉన్నప్పటికీ మూఢనమ్మకాలు మాత్రం తగ్గటం లేదని, ఉన్నత విద్యావంతులు కూడా మూఢనమ్మకాలు నమ్ముతున్నారని, సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలని అన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన అన్నారు .మహాసభల్లో యోహాన్ ప్రదర్శించిన మ్యాజిక్ పిల్లలను ఎంతగానో ఆకర్షించింది. మహాసభల్లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలని, ప్రకాశం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, యూనివర్సిటీలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేసి,నిధులు మంజూరు చేయాలని తీర్మానాలు ప్రవేశపెట్టారు. 15 మందితో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె వి వి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే శ్రీనివాసులు, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లా మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవాధ్యక్షులు జేసిహెచ్ వెంకటేశ్వర్లు , శ్రీమతి సుజాత పాని గ్రహి, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజూరు భాష, స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, మానవత సేవా సంస్థ బాధ్యులు వి. వెంకటేశ్వర రెడ్డి గోవిందయ్య, టి వెంకటేశ్వర్లు, పి సిద్దయ్య, కొమ్మిరెడ్డి కొండమ్మ, ధనుంజయ, మీనా, మధు, ఫణి, డా. కెటిసి పాపారాయుడు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో, తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలను ఇవ్వవచ్చునని ఆయన తెలియజేశారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. అలాగే వారి అర్జీల నమోదు,నమోదు చేసిన అర్జీల యొక్క స్థితికి సంబంధించి సమాచారం తెలుసుకోవడానికి 1100 నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలియజేశారు.

ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి

మండల విద్యాశాఖాధికారి ఆంజినేయులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విద్యార్థులు గొప్ప లక్ష్యాలు నిర్దేశించుకొని తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాశాఖాధికారి పి.ఆంజనేయులు అన్నారు. ఆదివారం యర్రగొండపాలెంలోని శివాలయంలోని గాయత్రి పంక్షన్ హల్‌లో 2025 సం. మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ సాధించిన దాదాపు 24 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఆంజనేయులు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఆర్యవైశ్య ప్రముఖులు గోళ్ళ వీర వెంకట సుబ్బారావు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రణాళికతో చదివి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని వాటిని విద్యార్థులు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు. గోళ్ళ వీర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్థానని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పి.యల్.నారాయణ, సుభాని, నాగేశ్వరరావు, శేషయ్య, మురళి పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంకమ్మతల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని సిద్దవరం గ్రామంలో ఆదివారం అంకమ్మ తల్లి కొలుపులు వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమనికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు హాజరై అంకమ్మ తల్లిని దర్శించుకుని మొక్కుకున్నారు. ఈయనతో పాటు ఎంపీపీ మురళీకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు మెట్టు వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు షేక్ మీ రావలి మాజీ ఎంపీటీసీ కర్రావుల బాల అంకయ్య ,మాజీ సర్పంచి శ్రీను ప్రమీల చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాలకొండయ్యకి సలగల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : చీరాల ఎమ్మెల్యే ఎం.ఎంకొండయ్యకి, వారి కుమారుడు మద్దులూరి అమర్నాథ్ ఇద్దరి జన్మదినాన్ని పురస్కరించుకుని బాపట్ల పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లిలో ఏఐటీయూసీ, సీఐటీయూ, వైఎస్సార్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐఎఫ్‌టీయూ, ఐఎఫ్‌టియూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మిక చట్టాలను నీరుగారిస్తుందని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెలో తాడేపల్లి మండలంలోని కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జులై 9 జరగబోయే సమ్మెకు మండలంలోని అన్ని పరిశ్రమల కార్మికులను సమ్మెలో పాల్గొనే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.నేతాజీ, ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఐఎన్‌టీయూసీ నాయకులు దర్శనపు శామ్యూల్, ఏసిసి యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, వైఎస్సార్‌టీయూ నాయకులు శ్రీనివాసరాజు, ఏఐఎఫ్‌టీయూ నాయకులు కోటయ్య, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

25న వైఎస్ షర్మిల గుంటూరు రాక

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఈ నెల 25న గుంటూరుకు రానున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యా లయంలో జరిగే జిల్లా కర్యకర్తల విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు.

సమస్యలు పరిష్కరిస్తేనే భూములు ఇస్తాం: రైతులు

విశాలాంధ్ర-తాడికొండ : తమ సమస్యలను పరిష్కరిస్తేనే రాజధాని నిర్మాణానికి భూములు ఇస్తామని రైతులు స్పష్టం చేశారు. భూ సమీకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మోతడక, లచ్చన్నగుడిపూడి, ముక్కామల గ్రామాలలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అసలు భూ సమీకరణ ఏ ఏ గ్రామాలలో అవసరం ఉంది, భూములిస్తే తమకు రిటర్నబుల్ ప్లాట్లు రహదారి వెంట ఇస్తారా, కౌలు పరిహారం ఎకరాకు రూ.40 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రెవెన్యూకి సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించకుండా భూ సమీకరణకు ఎలా వెళతారంటూ నిలదీశారు. అలాగే గత మూడు మాసాల క్రితం మా



గ్రామంలో రాజధాని నిర్మాణానికి భూములు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటన చేసింది. నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. గతంలో మా గ్రామ పరిసర ప్రాంతాలలో ఎకరం రూ.కోటిన్నర ఉంది భూ సమీకరణ ప్రకటించడంతో తమ ఎకరా భూమిని రూ.70 లక్షలకు అడుగుతున్నారు, నాకు రూ.50 లక్షలు అప్పు ఉంది మా తమ్ముడికి రూ.కోటి అప్పు ఉంది మా సమస్యను ఎవరు పరిష్కరిస్తారంటూ ముక్కామల గ్రామానికి చెందిన దానబోయిన శ్రీనివాసరావు ప్రశ్నించారు. భూ సమీకరణ ప్రకటన రావడంతో భూములు కొనుగోలు చేయడానికి వ్యాపారులు ఎవరు ముందుకు రావడం లేదని తాము అప్పుల నుంచి ఎలా బయటపడతామని శ్రీనివాసరావు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాజధాని పరిసర ప్రాంతాలలోకి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే 133 సంస్థలకు భూములు ఇవ్వటం జరిగిందన్నారు. కొన్ని చోట్ల పనులు ప్రారంభం అయ్యాయని, మరికొన్నిచోట్ల పనులు ప్రారంభం కావలసి ఉందన్నారు. అంతర్జాతీయ సంస్థలు వస్తున్న నేపథ్యంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సైతం మన పరిసరాలలో వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏ గ్రామాన్ని కూడా తొలగించబోమని హామీ ఇచ్చారు. మరో వారం రోజుల్లో భూ సమీకరణపై స్పష్టత ఇస్తానని తెలియజేశారు. ఆర్డీఓ ఎం.శ్రీనివాస రావు, తహశీల్దార్ మెహర్ కుమార్, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన 'ఐఎస్‌హెచ్‌ఏ జాతీయ సదస్సు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక వింజనంపాడులోని కెకెఆర్ అండ్ కెఎస్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కాలేజీ నందు రెండు రోజులు పాటు జరిగిన 'ఐఎస్‌హెచ్‌ఏ జాతీయ సదస్సు' ఆంధ్రప్రదేశ్

ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్ అసోసియేషన్ (ఐఎస్‌హెచ్‌ఏ)వ్యవస్థాపకులు, అధ్యక్షులు ఆర్.శిరీష ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. ఈ సదస్సుకు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అలాగే దేశ విదేశాల నుంచి ప్రతిష్ఠాత్మకమైన స్పీకర్లు పాల్గొన్నారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐఎస్‌హెచ్‌ఏ వ్యవస్థాపకులు, అధ్యక్షులు ఆర్.శిరీష మాట్లాడుతూ ఈ సదస్సు దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల మధ్య జ్ఞాన పరస్పర మార్పిడి కోసం ఓ గొప్ప వేదికగా నిలుస్తోందన్నారు. 'ఎంబ్రేసింగ్ డైవర్సిటీ అడ్వాన్సింగ్ ఇన్‌క్లూజివ్ ప్రాక్టీస్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఆడియాలజీ లయడ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజీ' అనేది ఈ సదస్సు థీమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కాలేజీ చైర్మన్ కోయ సుబ్బారావు, ఏవైజెఎన్ఐఎస్‌హెచ్‌డీ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, అపర్ణ పాల్గొన్నారు.

నేడు ఉద్యమాల ఆవశ్యకత అధికం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : యాభై ఏళ్ల నాడు దేశంలో ఉన్న పరిస్థితి కన్నా ఇప్పుడు ఉద్య మాల ఆవశ్యకత ఎక్కువగా ఉందని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రాష్ట్ర కన్వీనర్ భరద్వాజ పేర్కొ న్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో యాభై ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం సదస్సు నిర్వహించారు. సభకు నవజ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ భరద్వాజ మాట్లా డుతూ మావోయిస్టులు శాంతి చర్చలకు ముందుకు వచ్చినా కేంద్రం వారిని అంతం చేయడమే లక్ష్యం గా పెట్టుకుందన్నారు. గతంలో అనేక సాయుధ సంస్థ లతో చర్చలు జరిపిన చరిత్ర ప్రభుత్వాలకు ఉందని గుర్తుచేశారు. వైఎస్ ప్రభుత్వం మావోయిస్టులతో జరిపిన చర్చలే కాదు ఎల్‌టీటీఈతో పాటు అనేక వేర్పాటు ఉద్యమాలు నిర్వహించిన సంస్థలతో చర్చలు జరిపిన ప్రభుత్వం ఇప్పుడు నో చెప్పడానికి కారణం కార్పొరేట్ సంస్థల నుంచి వస్తున్న ఒత్తిడి మాత్రమేనని అన్నారు. వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్, విరసం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు వెంకటేశ్వర రావు, డాక్టర్ అలా వెంకటేశ్వర్లు ప్రసంగించారు. మధ్యాహ్నం జరిగిన సెషన్‌కు న్యాయవాది సురేష్ అధ్యక్షత వహించగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుకా చంద్రశేఖర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా జన నాట్య మండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విరసం రాష్ట్ర కార్యదర్శి రివేరా, కార్యవర్గ సభ్యుడు పాణి తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో...పచ్చని పంటలు

- ఆధునిక వ్యవసాయంలో మితిమీరిన రసాయన ఎరువుల వాడకం
- భూసార పరిరక్షణతో అధిక దిగుబడులు సాధించేలా రైతాంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : ఆధునిక వ్యవసాయం రైతన్నకు లాభాలు తెచ్చినా భూమి తల్లికి మాత్రం తీరని నష్టాన్ని కలిగిస్తున్నది సంప్రదాయ సాగువల్ల భూసారం క్రమంగా తగ్గిపోతున్నది. అధిక దిగుబడులే లక్ష్యంగా రసాయన ఎరువుల వాడకం నేల స్థితిగతులనే మార్చేస్తున్నది. నేలల్లో చౌడు శాతాన్ని పెంచడంతోపాటు సహజ లక్షణాలనూ దెబ్బ తీస్తున్నది. ఫలితంగా నీటిని నిల్వ చేసుకొనే సామర్థ్యాన్ని సాగుభూమి క్రమంగా కోల్పోతున్నది. విశృంఖల రసాయన వినియోగాన్ని తగ్గించుకోకుంటే భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించాల్సి వస్తుంది. అందుకే, రైతులు భూసారాన్ని పరిరక్షించడంతోపాటు సాగులో సహజసిద్ధ ఎరువులను వాడేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందుకోసం అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నది. అధునాతన వ్యవసాయంలో మితిమీరి రసాయన ఎరువులు వాడటం వల్ల పసిడిపంటలు పండే భూములు సహజ శక్తిని కోల్పోతున్నాయి. సాగుకు యోగ్యం కాకుండా తయారవుతున్నాయి. ముఖ్యంగా భూమిలో స్వతఃసిద్ధంగా లభ్యమయ్యే పోషకాల్లో అసమానతలు ఏర్పడి పంటలో సూక్ష్మపోషకాలలోపాలు బయటపడుతున్నాయి. ఫలితంగా భారీ పెట్టుబడులు పెట్టిన రైతులు తగిన దిగుబడి లేక నష్టపోవాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో నేలలను పునరుజ్జీవింప జేయడానికి సేంద్రియ ఎరువులను వాడాల్సిన అవసరం ఉన్నది. మరోవైపు పశువుల ఎరువు, వర్మీ కంపోస్టు, కోళ్ల ఎరువు, గొర్రెల ఎరువు వంటి సేంద్రియ ఎరువుల లభ్యత సామాన్య రైతులకు భారంగా మారుతున్నది. ఈ నేపథ్యంలో జనుము, జీలుగ, పిల్లిపెసర లాంటి పచ్చిరొట్ట సాగు మంచి ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నది. ఈ పంటలను పొలాల్లో పెంచి, నేలలోనే కలియ దున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. నేల సహజత్వాన్ని కాపాడిన వాళ్లమూ అవుతాం. అధిక దిగుబడులనూ, భారీ లాభాలనూ పొందే అవకాశం ఉన్నది. అందుకోసమే పచ్చిరొట్ట పెంపకంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. పచ్చిరొట్ట ఎరువుల వాడకాన్ని పెంచేలా వ్యవసాయశాఖ రైతులకు అవగాహన కల్పిస్తున్నది. భూసార పరిరక్షణతో అధిక దిగుబడులు సాధించేలా రాష్ట్ర రైతాంగాన్ని ప్రోత్సహిస్తున్నది. ఇందులో భాగంగానే జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలను రైతులకు రాయితీపై ఇస్తున్నది. గతేడాదికంటే ఎక్కువ విస్తీర్ణంలో పచ్చిరొట్టను వారిచేత సాగు చేయించేలా సర్కారు కృషి చేస్తున్నది.

తేలికైన సాగు : పొలాల్లో పచ్చిరొట్టను సాగు చేయడం ఎంతో తేలిక. వీటి విత్తనాలను రుతుపవనాల ఆరంభంలోనే వేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం వేసవిలో పంటలు కోసిన తర్వాత బీడు భూములను కలియ దున్నుకోవాలి. తొలకరి వర్షాలు పడగానే దుక్కి దున్నిన పొలాల్లో పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకోవాలి. లేదా రెండు పంటలమధ్య కాలంలోనూ కొన్ని రకాల పప్పుజాతి పంటలైన పచ్చిరొట్ట విత్తనాలను వేసుకోవాలి. అవి పూతదశకు (40–50 రోజులు) రాగానే నేలలో కలియదున్నాలి. పసుపు, కందిలాంటి పంటలు వేసినప్పుడు వాటి వరుసల మధ్యలోనూ పచ్చిరొట్టను పండించుకోవచ్చు. దీనివల్ల భూమికి కావాల్సిన పోషకాలు సమృద్ధిగా అందడంతో నేలలో సత్తువ పెరుగుతుంది. పంటకు మేలు కలిగించే పలు రకాల జీవరాశులూ వృద్ధి చెందుతాయి. భూమి కోతకు గురికాదు. నేలలో అలభ్యరూపంలో ఉన్న పోషకాలన్నిటినీ లభ్యరూపంలోకి తీసుకురావడానికి పచ్చిరొట్ట పైర్లు చక్కగా దోహద పడతాయి. పొలాల్లోని నత్రజని వృథా పోకుండా కనీసం 15 నుండి 22 సెం.మీ. లోతులో రోటవేటర్ లేదా పవర్ టిల్లర్ సాయంతో కలియదున్నాలి. పచ్చిరొట్ట కుళ్లే సమయంలో కొన్ని రకాల వాయువులు తయారవుతాయి. ఇవి మురుగునీటి వసతి లేని పొలాల్లో అప్పుడే నాటిన వరిమొక్కలకు హాని కలిగిస్తాయి. కాబట్టి, పచ్చిరొట్టను కలియదున్నిన రెండు వారాల తర్వాతే నాట్లు వేసుకోవాలి. పచ్చిరొట్ట విత్తనాలను అధిక మోతాదులో ఉపయోగిస్తే, మొక్కలు తక్కువ ఎత్తుకు పెరిగి రసవంతంగా తయారవుతాయి. లేకుంటే జీలుగ వంటి పచ్చిరొట్ట మొక్కలు ఎక్కువ ఎత్తుగా పెరిగి, కాండంలో పీచు ఏర్పడుతుంది. ఇవి నేలలో కుళ్లడానికి ఎక్కువ సమయం పడుతుంది.పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయడం వల్ల భావి తరాలకు ఎలాంటి రసాయనిక ఎరువులూ లేని నాణ్యమైన, ఆరోగ్యవంతమైన ఆహార పంటలను అందించవచ్చు. వాతావరణం, భూ కాలుష్యాన్ని కూడా గణనీయంగా తగ్గించవచ్చు. తెలంగాణ ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని రాష్ట్ర రైతాంగం సద్వినియోగం చేసుకోవాలి. భూసారాన్ని పరిరక్షిస్తూ, ఈ యేడాది కూడా అధిక దిగుబడులు సాధించాలి.

పచ్చిరొట్టతో లాభాలు : పచ్చిరొట్ట పైర్లు ప్రధానపంటకు ముందస్తుగానే నేలను సారవంతం చేయడానికి సాయపడుతాయి. నేల భౌతిక స్థితిని మెరుగు పరచి, భూమిని గుల్లగా మారుస్తాయి. నేలలో నీరు ఇంకే గుణాన్ని పెంచుతాయి. నేల కోతకు గురికాకుండా కాపాడుతాయి. పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులను వృద్ధి చేస్తాయి. ఫలితంగా జీవరసాయనిక చర్యలతో నేలసారం పెరుగడంతోపాటు పంటలు సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకొంటాయి. ఉత్పాదకత సామర్థ్యాన్నీ పెంచుకుంటాయి. ఈ సూక్ష్మజీవులు ఉత్పత్తి చేసే హార్మోన్లవల్ల మొక్కల పెరుగుదల వృద్ధి చెందుతుంది. పంటల నాణ్యతకూడా పెరుగుతుంది. పచ్చిరొట్ట పైర్లలో ఎక్కువ భాగం పుప్పజాతికి చెందినవే కాబట్టి ఈ మొక్కల వేళ్లలోని బొడిపెలద్వారా గాలిలోని క్లిష్ట నత్రజనిని స్థిరీకరిస్తాయి.ఎకరానికి 25 నుండి 50 కిలోల లభ్య నత్రజనిగా స్థిరీకరించడంలో తోడ్పడతాయి. సూక్ష్మ పోషక పదార్థాల లోపాలు రాకుండా చేస్తాయి. పైగా ఈ పైర్ల వేర్లు లోతుగా చొచ్చుకెళ్లి భూమి అడుగున తయారయ్యే గట్టి పొరలను ఛేదిస్తాయి. ఫలితంగా నేలలో అదృశ్యంగా ఉన్న అనేక పోషకాలను లభ్యరూపంలోకి మారుస్తాయి చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడతాయి.పంట మార్పిడికి సాయపడుతాయి.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని కళ్లిఫలం గ్రామాన్ని టీడీపీ నేత అనగాని శివప్రసాద్‌తో కలిసి ఆయన సందర్శించారు. గ్రామంలోని గీత కార్మికులు తాటికల్లు నుంచి తాటిబెల్లం తయారీ విధానాన్ని పరిశీలించి వారికున్న సమస్యలను వీరంకి గురుమూర్తి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరంకి గురుమూర్తితో పాటు టీడీపీ నేత అనగాని శివప్రసాద్, హైకోర్టు న్యాయవాది సుభాషిణి, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరావులను గీత కార్మికులు, గ్రామస్తులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళ్లిఫలం టీడీపీ నాయకులు డీవీఆర్ ఉన్నారు.

ఎమ్మెల్యే వేగేశన రాజీనామా చేయాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఏడాది కాలానికే పరిపాలనలో విఫలమైన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వెంటనే రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాపట్ల మండలంలోని మరుప్రోలువారిపాలెం గ్రామం నుంచి సుమారుగా 5 కిలోమీటర్ల మేర రోడ్డును మంచిగా ఉండగా రోడ్డుని పగలగొట్టి నాలుగు నెలలు గడుస్తున్న నేటి వరకు రోడ్డు మరమ్మతులు లేవన్నారు. పాండురంగాపురం దానవాయిపేట మత్స్యకారులు వారి జీవన వృత్తిపై ఆటంకం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా మత్స్యకారులు అండగా ఉండకుండా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణ చేశారు. ఎమ్మెల్యే అయ్యి ఏడాది కాలంలోనే చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితులపై వారి నోటి దగ్గర అన్నం తీస్తూ వారు చేసుకున్న ఉద్యోగంపై కక్ష కట్టి ఉద్యోగం తీసివేశారని తీవ్రంగా ఖండించారు. బాపట్ల మున్సిపాలిటీకి త్రాగునీటి కోసం మంచినీటి చెరువు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేశారన్నారు. జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న సంపద లాంటి మెడికల్ కాలేజీ పై దృష్టి సాధించకుండా నిరుద్యోగులకు పేదవాళ్లకు ఉద్యోగం వైద్యం అందే మెడికల్ కాలేజీపై దృష్టి సాధించకుండా మెడికల్ కాలేజ్ నిర్వీర్యం చేసే ప్రయత్నంలో ఉండటం చాలా దురదృష్టకరమన్నారు. మద్యం పాలసీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తీరులో ఇప్పుడు నియోజవర్గంలో మారుమూల గ్రామంలోకి వెళ్లిన ప్రతి వాడలో ప్రతి వీధిలో బెల్ట్ షాపులు కుప్పలు తెప్పలుగా ఉంటే మీరు పట్టించుకోకుండా ఉండి ఆడపడుచుల పుస్తెలు తెంపడానికి కంకణం కట్టుకున్నారన్నారు. బాపట్ల పట్టణంలో రోజురోజుకీ ట్రాఫిక్ సమస్యలు పెరుగుతు ఉంటే ఒక ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపణ చేశారు. బాపట్ల నియోజవర్గంలోరో రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లతో సహ పేపర్లో వేయించి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వీర్యం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను రోడ్డు పాలు చేశారన్నారు. సి.ఆర్.జెడ్ సముద్రం పరిధిలో ఉన్న భూమిని ఆక్రమించుకుంటున్న కార్పొరేట్ సంస్థలకు భూ బకాసురులకు అండగా ఉండి పేదలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపణ చేశారు. ఉచిత ఇసుక పాలసీని నిర్వీర్యం చేసి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న కూడా చర్యలు తీసుకోకుండా ఆ అక్రమంగా ఇసుక తరలించే విషయంలో పార్టీ నాయకులను కట్టడి చేయలేకపోయారన్నారు. ఇకన్నైనా నియోజకవర్గ అభివృద్ధి కొరకు దృష్టి పెట్టాలని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరపున కోరారు.

గ్రామ సీపీఐ కార్యదర్శిగా నాగిరెడ్డి



విశాలాంధ్ర- పెదకాకాని: సీపీఐ నంబూరు గ్రామ మహా సభ ఆది వారం పార్టీ కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్ర మానికి కొల్లి రంగారెడ్డి అధ్యక్షుత వహించగా ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ నంబూరులో నివాసముంటున్న అర్హులైన నిరుపేదలకు మూడు సెంట్లు స్థలాలు సాధించేందుకు పోరాటం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను నెరవేర్చే వరకు నిరంతర పోరాటం కొనసాగించాలని, తాగునీరు లభ్యత, మురుగునీరు పారుదల, రైతులకు నకిలీ విత్తనాల బెడద తదితర వాటిపై అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు తక్షణ చర్యలు చేపట్టే విధంగా గ్రామ కమిటీ చర్యలు చేపట్టాలని పిలుపు నిచ్చారు అనంతరం మహాసభలో ఏకగ్రీవంగా కూసం నాగిరెడ్డి గ్రామ సిపిఐ కార్యదర్శిగా, ఉప కార్యదర్శిగా భీమవరపు బ్రహ్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కార్యదర్శి కంజుల విఠల్ రెడ్డి, సిహెచ్ పిచ్చేశ్వరరావు, నాగరాజు, ఆర్థల రామారావు, మందాల శ్రీనివాసరెడ్డి, షేక్ గౌస్, భీమవరపు వెంకటరెడ్డి, సి నాగరాజు, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, బత్తుల మార్క్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-మంగ ళగిరి : నగర పరిధిలోని ఆత్మ కూరు తెనాలి రోడ్డు అక్షయపాత్ర పక్కన గల సీతా రామ రెసిడెన్సీలో ఆదివారం ప్రముఖ న్యాయవాది, మాజీ ఏపీపీ కోసూరి చంద్రశేఖర్ దశదినకర్మకు హాజరైన సీపీఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, శివ తదితరులు ఉన్నారు.

'ప్రాక్టికల్ యోగ' పుస్తకావిష్కరణ



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రపంచవ్యాప్తం గా భారతీయ సనాతన ధర్మా నికి చెందిన యోగ ప్రక్రి యను ప్రజలు ఆమోదిం చారని, యోగ సాధకుల సంఖ్య కోట్లాదిగా ఉండబో తోందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వామి వివేకానంద యోగ కేంద్రం ప్రధాన గురువు ఆళ్ల రాజేశ్వరరావు గురూజీ రచిం చిన "ప్రాక్టికల్ యోగ" పుస్తకా విష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రాక్టికల్ యోగ పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర రావు గురూజి మాట్లాడుతూ నిత్య ప్రాణాయామాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, సూర్య నమస్కారాల ద్వారా శరీర ధృఢత్వం, ధ్యానం ద్వారా ఏకాగ్రత సాధించవచ్చని వివరించారు. ఎపెక్స్ ఇంగ్లీష్ విద్య సంస్థల డైరెక్టర్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ దగ్గర శిక్షణకు వచ్చే విద్యార్థులకు యోగ ప్రాధాన్యత గురించి తెలియజేస్తామన్నారు. యోగ సాధన ద్వారా పోటీ పరీక్షలకు వెళ్లే వారు మానసికంగా దృఢత్వం సాధిస్తారని, ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ఎర్రగొపు నాగేశ్వరరావు, న్యాయవాది పులివర్తి శ్రీనివాస్, దళవాయి సుబ్రహ్మణ్యం, యోగ గురువులు మల్లిపెద్ది ప్రసాద్, బైసు మల్లికార్జున్, శంకర్, వేణుమాధవ్, దేవి, స్రవంతి పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం ప్రవేశాలకు 73 మంది విద్యార్థులు ఎంపిక : డీఈవో

విశాలాంధ్ర-నరసరావుపేట: విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 25శాతం ఉచిత ప్రవేశాలకు పల్నాడు జిల్లాలో రెండవ రౌండ్‌లో 73 మంది విద్యార్థుల ఎంపిక అయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి.సుబ్బారావు తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థుల మొబైల్ నెంబర్ కి మెసేజ్ పంపించామని, విద్యార్థుల జాబితా మండల కార్యాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలియచేశారు. ఎంపిక అయిన విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు తగు ఆధారాలతో జూన్ 28వ తారిఖు లోపు పాఠశాలలో సంప్రదించి అడ్మిషన్ నిర్ధారించుకోవాలని, సదరు విషయాన్ని మండల కార్యాలయాలలో తెలియచేసి ఆన్లైన్‌లో కూడా నిర్ధారించాలని తెలియచేశారు. ప్రైవేటు పాఠశాలల వారు తగు కారణం లేకుండా అడ్మిషన్ తిరస్కరిం చరాదని తెలియచేశారు. మండల విద్యాశాఖాధి కారులు విద్యార్థులందరూ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. మండల విద్యాశాఖాధి కారులు చేరిన మరియు చేరని విద్యార్థుల జాబితాతో నిర్ధారణ పత్రం జిల్లా కార్యాలయంలో జూన్ 28లోపు సమర్పించాలని తెలియచేశారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

విశాలాంధ్ర-తెనాలి : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్త మ పౌరులుగా ఎదగాలని కుమర్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం చెప్పారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆరు మున్సి పల్ హైస్కూళ్లకు చెందిన విద్యా ర్థులకు 49 వేల రూపాయలు ప్రతిభా పురస్కారాలు అందజే శారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాలలో ప్రతిభను చూపాలన్నారు. సభకు ట్రస్ట్ అధ్య క్షుడు ఇవిలెవి అప్పారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, విజయాలు సాధించడానికి కష్టపడటమే రాజ మార్గమని, సమయాన్ని సద్వినియో చేసుకుని ఇక ముందు కూడా మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఎయస్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ రామ్‌చంద్ మాట్లా డుతూ, ట్రస్ట్ వారు ప్రతిభా పుర స్కారాలు అందించడం గొప్ప విష యమని, అంకిత భావంతో విద్య నభ్యసించాలని అన్నారు. గుత్తి కొండ వీర గురుబ్రహ్మాచారి మాట్లా డుతూ ట్రస్ట్ వారు చేస్తున్న సేవలు విద్యార్థులకు వెలుగుబాటని చెప్పారు. సత్యనారాయణ, కృంకార ప్రసాద్ విద్యార్థులకు చక్కని సందేశం అందించారు. ట్రస్ట్ కోశాధికారి సామ్రాజ్యలక్ష్మీ పురస్కా రాలు అందజేశారు. డాక్టర్ జస్వంత్, అత్తలూరి బాల మురళీకృష్ణ, శాఖమూరి మల్లిఖార్జునరావులను ట్రస్ట్ వారు సన్మానించారు. తన్నీరు శివశంకర్, బూర్లె అరుణకుమారి, రమేష్, శారదలను సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టిసియస్ మేనేజర్, సినీ గేయరచయిత ఈమని వీరేంద్ర, కాంతారావు, కేశవరావు, దుర్గా ప్రసాద్, రమణ, శోభాదేవి,ల రమాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు. జ్యోత్స్న వందన సమర్పణ చేశారు.

మహిళా క్రీడాకారులను వేధించటం దుర్మార్గం

విశాలాంధ్ర- పొన్నూరు: ఏలూరులోని స్పోర్ట్స్ అథా రిటీ ఆఫ్ ఇండియా హాస్టల్లో ఉంటూ శిక్షణ పొందుతున్న మహిళా క్రీడాకారులపై కోచ్ వినాయక ప్రసాద్ లైంగికంగా వేధించడాన్ని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు నియోజక వర్గం కో కన్వీనర్ దేవి రెడ్డి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. గతంలో ఢిల్లీలో రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మహిళలపై లైంగిక వేధింపులతో మహిళా క్రీడాకారుల పట్ల దేశవ్యాప్తంగా చులకన భావన ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయవలసిన కోచ్‌లు మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధించడం క్షమించరాని నేరమని ఇలాంటి కోచ్‌లను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లా ఫుట్ బాల్ సెలక్షన్స్‌కు 22 మంది ఎంపిక

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా ఫుట్బా ల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పేరేచర్ల గ్రౌండ్ నందు జరిగిన జిల్లా ఫుట్ బాల్ జూనియర్ బాయ్స్ కేటగిరి సంబంధించి 42 మంది క్రీడాకా రులు పాల్గొనగా, వారి నుంచి 22 మందిని ఎంపిక చేసినట్టు గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ కుమ్మర క్రాంతికుమార్, సెక్రెటరీ దుర్గ మోహన్ తెలియ జేశారు. త్వరలో జరగబోయే నల్ల మల్ల జోన్ లీగ్ మ్యాచ్‌లో పాల్గొంటారని తెలిపారు.

నిత్యవసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని పలుకూరి రామాపురం గ్రామంలో యంగ్ స్టార్స్ హెల్పింగ్ హాట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మైనారిటీ కుటుం బాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. నిరుపేదల కుటుంబాలకు సహాయం చేసినందుకు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ మాట్లాడుతూ. పేద మైనార్టీ కుటుంబాలకు సేవలందించటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పెనుమాల వెంకటేశ్వర్లు, సెక్రెటరీ రాహుల్ నాయక్, జాయింట్ సెక్రెటరీ మనోహర్ బాబు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర–బొల్లాపల్లి : పలుకూరు రామాపురం గ్రామంలో యంగ్ స్టార్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో నిరుపేద మైనారిటీ కుటుంబాలకు నెలకు సరిపడా రైస్ బ్యాగ్‌తో కూడిన నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ మాట్లాడుతూ పేద మైనార్టీ కుటుంబాలకు సేవలం దించటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఇలాంటి మరెన్నో మంచి కార్యక్రమాలు చేయుటకు మా ఫౌండేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలియ జేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పెనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాహుల్ నాయక్, జాయింట్ సెక్రటరీ మనోహర్ బాబు, ట్రెజరర్ విజయబాబు, సభ్యులు పెనుమాల వెంకట రావు, అంబటి అంకారావు, పెండెం రత్నరాజు, ధూళిపాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాసట ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర– యడ్లపాడు: స్థానిక సామాజిక సంస్థ బాసట సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. లింగారావుపాలెం గ్రామానికి చెందిన ఆలోకం వెంకాయమ్మ జ్ఞాప కార్థం భర్త ఆలోకం పెద్దబ్బయ్య, కుమారుడు ఆలోకం సురేష్, అల్లుడు వద్దే సురేష ఆర్థిక సహకారంతో క్యాంపు నిర్వహించారు. ఆలోకం పెద్దబ్బయ్య బాసట నిర్వహిస్తున్న కార్యక్రమాల్ని ప్రోత్సహించే భాగంగా బాసట సంస్థకు లక్ష రూపా యలు విరాళంగా అందజేశారు. కంటి పరీక్షల్లో మొత్తం 350 మంది పాల్గొన్నారు. 100 మంది గుండె పరీక్షలు, 200 మంది మూత్రపిండాల పరీక్షలు చేయించుకు న్నారు. సుదర్శన్ కంటి ఆసుపత్రి వారు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 90 మందికి ఉచితంగా క్యాటరాక్ట్ చికిత్స కాంట్రాక్ట్ చికిత్స చేయుటకు నిర్ణయించారు. కార్యక్రమంలో బాసట గౌరవ సలహాదారులు నంబూరు నరసింహారావు, బాసట అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు, ప్రధాన కార్యదర్శి సామినేని శ్రీనివాస్, కోశాధికారి కేతా రామబ్రహ్మం, సహాయ కార్యదర్శి ముత్తువరపు రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు రావూరి సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నదిలో గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర– నూజెండ్ల: మండలంలోని త్రిపురాపురం గ్రామం వద్ద గల గుండ్లక మ్మ నది లో కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభించింది. స్థానికుల ద్వారా ఆదివారం సమాచారం అందుకున్న ఐనవోలు ఎస్ఐ బీవీ కృష్ణారావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం కుళ్ళిన స్థితి లో ఉండడం వలన గుర్తు పట్టకుండా ఐపోయింది. మృతుడు ఎవరనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సీఎంఆర్ఎఫ్ పంపిణీలో రాష్ట్రంలో టాప్-3లో

వినుకొండ నియోజకవర్గం: జీవీ

విశాలాంధ్ర–వినుకొండ: ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా బాధితుల్ని ఆదుకుంటున్న జాబి తాలో వినుకొండ నియోజక వర్గం రాష్ట్రంలోనే టాప్-3లో నిలుస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గడిచిన ఏడాదిలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 556 మంది బాధితులకు 3 కోట్ల 86 లక్షలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం ఒక రికార్డు అన్న ఆయన అందుకు సీఎం చంద్రబా బుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుకున్న ప్రతిఒక్కరు ఆరోగ్యం బాగుపడాలని, ఆ కుటుంబాలు ఆనం దంగా ఉండాలన్నదే తమ ఆకాంక్షగా పేర్కొన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. 43 మంది లబ్ధిదారులకు రూ.55.62 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ ఈ విధంగా సీఎం ఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చింది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో, సీఎంఆర్ఎఫ్‌ను మరింత బలో ఏతం చేసి పారదర్శకంగా, సమర్థంగా అర్హులైన వారికే చెక్కులు అందిస్తున్నా మని, ప్రతి రూపాయి సరైన వ్యక్తికి చేరేలా మా ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత ఆపరేషన్లు చేయించడంతో పాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రానివి, అదనంగా అయ్యే ఖర్చుల కోసం సీఎం ఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నా మని తెలిపారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బం దులు ఉన్నా ప్రధానమంత్రి మోదీ సహ కారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని సర్వశక్తులు ఒడ్డి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు సహ పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర–గురజాల: పార్టీ జెండా మోసే కార్యకర్త గురించి, కార్యకర్త కుటుంబ సంక్షేమ గురించి ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం గురజాల మండలం పులిపాడు గ్రామంలో ఎమ్మెల్యే యరపతినేని పర్యటించారు. గ్రామంలో ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త ఓర్సు సాంబశివరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామంలో ఇటీవల మరణించిన నాదెండ్ల పెద పుల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించి దశదినకర్మలో పాల్గొన్నారు. అలానే ఆకస్మికంగా మృతి చెందిన గ్రామ పురోహితుడు పిన్నెల్లి దుర్గాప్రసాద్ శర్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని తేలుకుట్ల గ్రామంలో మరణించిన బాపనపల్లి లింగయ్య పెద్దకర్మలో ఎమ్మెల్యే యరపతినేని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ కుడి కాలువ ప్రాజెక్టు చైర్మన్ పులుకూరి కాంతారావు, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రం కమిటీ చైర్మన్ పాతూరి రామకృష్ణ, పార్టీ మాజీ అధ్యక్షుడు మద్దినేని లక్ష్మీనారాయణ, జమ్మి గుంపుల అప్పారావు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీపై చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన బొల్లా

విశాలాంధ్ర–వినుకొండ: వినుకొండ వైసీపీ కార్యాలయంలో బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ సత్తెనపల్లి పర్యటనలో అక్కల పేరిట జగన్ మోహన్ రెడ్డిని ఆపే ప్రయత్నం చేశారని, మరణించిన వ్యక్తిపై సీఎం స్థాయి వ్యక్తి తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదు అన్నారు. జగన్ పర్యటనలో అధికార పార్టీ ఆంక్షలను ప్రజలు లెక్క చేయలేదన్నారు. పర్యటన విజయవంతం కావడన్ని చూసి ఓర్చుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. పర్యటనలో అపస్తతతో ఒకరు మృతి చెందడం నిజమే, పార్టీ నేతలు అంత వెళ్ళాం, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగిదన్నారు. జగన్ కన్వాయ్ తగిలి ఒకరు మృతిపై స్వయంగా గుంటూరు ఎస్.పి జగన్ కన్వాయ్ కాదని చెప్పారు. కూటమి అరాచకాలకు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. పుష్ప డైలాగ్‌తో బోర్డు ప్రచారంపై అవగాహన లేకుండా సీనియర్ నేత బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు దారుణం అన్నారు. ప్రజల గుండెల్లో జగన్ స్థానం మరింత పెరిగిందని, ప్రజాదరణ చూసి కూటమి పార్టీల వారు తట్టుకోలేక పోతున్నారన్నారు. నేను ఏదో ప్రభుత్వ భూమి రిజిస్టర్ చేయించుకున్నానని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

మెడికల్ కాలేజీ అస్పత్రిని ప్రారంభించవచ్చు

విశాలాంధ్ర–పిడుగురాళ్ళ: ప్రభుత్వ వైఎస్సార్ మెడికల్ కాలేజీ పనులపై వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యత అని వైసీపీ వైద్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డా.చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. పట్టణంలో ఆది వారం నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. 90 శాతం ఆసుపత్రి నిర్మాణం పూర్త యిందని 200 పడకలకు సరిపడా వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నా దానిని వదిలేసి కాలేజీ పనులపై ప్రశ్నిస్తున్నారని పేర్కొనటం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 70 నుంచి 80 శాతం వరకు పనులు పూర్తయినట్లు కాలేజీ వైపు పనులు జరగాల్సి ఉందని అంగీక రించా రు. ముందుగా ఆసుపత్రి నిర్వహణ జరుగు తుంటేనే కాలేజీ ప్రారం భానికి అనువైన పరిస్థితి ఉంటుం దని గుర్తు చేశారు. కాలేజీ పూర్తయితే పలనా డులోని 20 మండలాలకు ప్రాణవా యువులా ఉంటుందని, స్థానికంగా ఉద్యోగ అవకాశాలతో పాటు ప్రాంతాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు అక్కడ జరుగుతున్న పనులు 80 శాతం వరకు జరిగావని వివరిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దానిపై సరైన సమా ధానం ఇవ్వలేదన్నారు. పిడుగు రాళ్లలో 70 ఏళ్లుగా మంచినీళ్లు తాగలేదా, 8 మంది చిన్నారులు గుంతల్లో పడి చనిపోయారని, టిడ్కో ఇళ్లు గురించి ఎమ్మెల్యే రాజకీయంగా మాట్లాడటాన్ని తప్పుపట్టారు. ఏడా దిగా అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు చర్యలకు తీసుకోలేదని అశోక్ కుమార్ ప్రశ్నించారు. గుంతల్లో పడి చిన్నారులు మృతి చెందడం బాధాకరమన్నారు. టిడ్కో ఇళ్లలో లబ్ధిదారుల్లో ఎంత మంది అనర్హులు ఉన్నారో త్వరలో వివ రాలు వెల్లడిస్తామన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీని త్వరగా పూర్తి చేయాలని ప్రజల తరపున కోరుతు న్నామన్నారు. లేదంటే మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, తాను కలసి కాలేజీ కోసం ప్రభుత్వం మెడలు వంచైనా పూర్తి చేయించే దుకు అవసరమైన పోరాటం చేస్తా మని అశోక్ కుమార్ తెలిపారు.

పర్యావరణ సైక్లిస్ట్‌కు జీవీ సాయం

విశాలాంధ్ర – వినుకొండ : పర్యావ రణ పరిరక్షణే ధ్యేయంగా సైకిల్‌పై ప్రపంచ పర్యటన చేస్తున్న తమిళనాడుకు చెందిన సైక్లిస్ట్ ముత్తు సెల్వన్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అందించారు. పర్యావరణం కోసం కృషి చేస్తున్న ఇలాంటి వ్యక్తులు సమాజానికి, మరీ ముఖ్యంగా యువతకు ఎంతో ఆదర్శమన్నారు. కోయంబత్తూరు నుంచి మొదలు పెట్టిన తన యాత్రలో భాగంగా ఆది వారం వినుకొండకు చేరుకున్నాడు. ముత్తుసెల్వన్ మాట్లాడుతూ.. గిన్నీస్ రికార్డు సాధన కోసం 1,111 రోజుల పాటు 5 దేశాల్లో 34,300 కి.మీ యాత్ర సాగి స్తున్నట్లు చెప్పారు. సైకిల్ చుట్టూ పర్యటన వివరాలు తెలిపే బోర్డులు, జాతీయ జెండా ఏర్పాటు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర–పిడుగురాళ్ల: పట్టణ టీడీపీ కార్యాలయం లో లబ్ధిదారు లకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని వారికి సిఎం సహాయ నిధి ఎంతో తోడ్పాటు ఇస్తుందని అన్నారు. ప్రజలకు బాసటగా సిఎం సహాయ నిధి ద్వారా 32 మంది లబ్ధిదారులకు రూ.2157764 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, పిల్లి చెన్నారావు, కనిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర–సత్తెనపల్లి : రహదారి నిర్మాణంలో కోల్పోతున్న బ్రహ్మంగారి దేవాలయ పునర్నిర్మాణా నికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సత్తెనపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చింతాడ రమేష్ కోరారు. ఆదివారం రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో బ్రహ్మంగారి దేవాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా గ్రామ ప్రజల భక్తుల విశ్వాసాలతో దేదీప్యమానంగా విరాజిల్లుతున్న వీరబ్ర హ్మేంద్రస్వామి వారి దేవాలయం పేరేచర్ల కొండమోడు రహదారి విస్తరణలో భాగంగా దేవాలయం పూర్తిగా కోల్పోతుందన్నారు. దాతల సహకారంతో 10 సెంట్లు స్థలంతో నిర్మించబడిన బ్రహ్మంగారి దేవాలయంలో గత ఐదు సంవత్సరాల క్రితం గ్రామస్తులు భక్తుల వితరణతో సుమారు రూ.50 లక్షలు పైగా వెచ్చించి మండప నిర్మాణం చేశారన్నారు. స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనా రాయణ బ్రహ్మంగారి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి పార్లమెంటు సభ్యుల నిధుల నుంచి రూ.1.50 కోట్లు నిధులు మంజూరు చేయించాలని ఆయన కోరారు. సత్తెనపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శాసనసభ్యులు కన్నాకు వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి రంగు నాగభూషణం, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోటగిరి పోతులూరయ్య, శ్రీనివా సరెడ్డి, బండికోటి నాగిరెడ్డి, తోట రఘునాధరావు, రాయ చంద్రశేఖర్ రెడ్డి, బెల్లంకొండ బ్రహ్మం, వీర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతంతోనే వామపక్షాల ఐక్యత

(మొదటిపేజీ తరువాయి)

చర్చించబోయే అంశాలు, ప్రజల కోసం సిపిఐ ఇప్పటివరకు చేసిన పోరాటాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆగస్టు 23వ తేదీన జరగబోయే భారీ ర్యాలీకి, బహిరంగ సభకు వేలాదిమంది ప్రజలు హాజరైన ప్రతి కార్యకర్త చదవ చూపాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ సీపీఐజిల్లా మహాసభలు విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్క దాతకు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ముందుగా కార్యదర్శి నివేదికను సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రవేశపెట్టారు. దీనిపై ప్రోగ్రెసివ్ ఫోరమ్ నాయకులు నూనె జగన్మోహన్రావు, కొండేపి నియోజకవర్గం సీపీఐ నాయకులు ప్రభాకర్, దర్శి నియోజకవర్గం నాయకులు కె హనుమంతరావు, మార్కాపురం నియోజకవర్గ నాయకులు అందే నాసరయ్య, సిపిఐ ఒంగోలు నియోజక వర్గం నాయకులు వడ్డే హనుమాన్ రెడ్డి, ఆర్ వెంకట్రావు, కొత్తకోట

వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు నల్లూరి మురళి, కనిగిరి నియోజకవర్గం నాయకులు పి ప్రభాకర్, ఒంగోలు నియోజక వర్గం నాయకులు గద్దల రవి, శ్రీరామ్ శ్రీనివాసులు, మార్కాపురం నియోజకవర్గ నాయకులు కృష్ణ గౌడ్, కనిగిరి నియోజకవర్గం నాయకులు వజ్రాల సుబ్బారావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు డి.శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, పవన్ కళ్యాణ్, డిహెచ్‌పిఎస్ నాయకులు పందిటి మోహన్, పూర్ణ గంటి తిరుమలయ్య, ఏఐవైఎఫ్ నాయకులు కరుణానిధి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ డి మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఏపీ మహిళా సమాఖ్య నాయకులు ఎస్ రావమ్మ, ఎస్ టి యు నాయకులు దాసరి శ్రీనివాసులు, కనిగిరి నియోజకవర్గం నాయకులు సయ్యద్ యాసిన్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడారు. కార్యదర్శి నివేదికపై చర్చల్లో వచ్చిన పలు సందేహాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విసిదీకరించి సమాధానం చెప్పారు.

రాష్ట్ర మహాసభలకు
రూ.1.11 లక్షల నిధి వసూళ్లు

సీపీఐ జిల్లా మహాసభలకు విచ్చేసిన ప్రతినిధుల వద్ద నుండి రాష్ట్ర మహాసభల విజయవంతానికి లక్ష 11 వేల 300 రూపాయలు నిధి వసూళ్లయింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య జోలే పట్టి నిధి వసూళ్లకు ఉపక్రమించటంతో స్పందించిన మహాసభల ప్రతినిధులు వెంటనే తమ వద్ద ఉన్న నగదును జోలే లో వేసి రాష్ట్ర మహాసభల నిర్వహణకు తమ వంతు సహకారాన్ని అందజేశారు.

'బోడాడ', టీసీహెచ్'లకు
ఘనసత్కారం

దర్శి ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన సీనియర్ సీపీఐ నేత బోడాడ వీరాంజనేయులు, కమ్యూనిస్టు పార్టీలో సుదీర్ఘంగా పనిచేసిన సీనియర్ సీపీఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్యలను మహాసభ ఘనంగా సత్కరించింది.

క్రీడారంగం నిర్వీర్యం

(మొదటిపేజీ తరువాయి)

జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా వికాస కేంద్రాలు నిరుపయోగంగా మారాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో స్పోర్ట్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబు కే దక్కుతుందన్నారు. 2029 నాటికి ఏపీ వ్యాప్తంగా 132 ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.ప్రతి పాఠశాలలో 30 వేల తో క్రీడా సామాగ్రి అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు పర్చూరు స్టేడియం అభివృద్ధికి మరో రూ.25 లక్షలు మంజూరు చేస్తామని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజల కోసం లక్షలు వెచ్చించి అత్యాధునిక జిమ్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

మూర్ఖపు ఆలోచనలతో అభివృద్ధికి నోచుకోలేదు
- ఎమ్మెల్యే ఏలూరి

వైసీపీ మూర్ఖపు ఆలోచనలతో నిర్మాణం పూర్తయిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడాకారుల క్రీడాభిమానుల కోరిక మేరకు రెండు కోట్ల 25 లక్షలతో పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మాణం చేశామన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం మొదలుపెట్టిందని,ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఆలోచనతో మిగిలిన పనులు పూర్తి చేయకుండా ప్రారంభించలేదని మండిపడ్డారు. 100కుపైగా క్రీడా వికాస కేంద్రాలు మూలన పడ్డాయని పేర్కొన్నారు. పలమార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రవి నాయుడు చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దీనిని పూర్తి చేయాలని కోరామని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు.ప్రజలను ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంచాలని లక్ష్యంతో చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే అంతర్జాతీయ యోగా డేని అత్యంత ఘనంగా నిర్వహించారని తెలిపారు.భవిష్యత్తులో చిన్నగంజాం మార్టూరు ఇంకొల్లు మండలం కేంద్రాలలో స్టేడియలు ఏర్పాటు చేయాలని కోరమన్నారు.అనేకమంది క్రీడాకారులు నైపుణ్యంతో ఉన్నారని ఈ ప్రభుత్వం క్రీడలను ప్రోత్స ఇస్తుందన్నారు. వైఆర్ఐ స్కూలు యాజమాన్యం ఈ స్టేడియానికి స్థలాన్ని ఇచ్చారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల్లో స్పోర్ట్స్ సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం తమ దశాబ్దాల కల అని పర్చూరు ప్రాంతంలో ఇండోర్ స్టేడియం లేకపోవడంతో తాము ఇబ్బందులు పడ్డారని తమ సమస్యను పట్టించుకోని ఇండోర్ స్టేడియంలో బాగు చేసి ప్రారంభోత్సవం చేసిన షాప్ చైర్మన్,పర్చూరు ఎమ్మెల్యేలకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరిని చైర్మన్ రవి నాయుడు వెంకటేశ్వర స్వామి ప్రతిమ చేసి శాలువాతో సత్కరించారు.అలాగే పర్చూరు నియోజకవర్గ ప్రజలు తరఫున ఎమ్మెల్యే ఏలూరి శాప్ చైర్మన్ సత్కరించారు.తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

బహుమతులు ప్రదానం

(మొదటిపేజీ తరువాయి)

వాస్తవ్యులు దగ్గుబాటి హరి ప్రసాద్‌రావు 75 సంవత్సరాల వయసులో 60 కిలోమీటర్స్ రేసులో పాల్గొని 54 కిమీ పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేలు అభినందించి సత్కరించారు. 60 కిలోమీటర్స్ రేస్‌లో పాల్గొన్న రాజమండ్రికి చెందిన వేణుగోపాల్, శబరిమల సైకిల్ యాత్రను 10 సార్లు పూర్తి చేసి 20 కిమీ పూర్తి చేసిన పాకాల పాండులకు రూ.10000 కన్సోలేషన్ బహుమతులుగా అందించారు. ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సైకిల్ ఛాంపియన్షిప్ పోటీల కార్యక్రమం విజయవంతం కావడానికి కారకులైన పోలీస్ డిపార్ట్మెంట్, హాస్పిటల్స్ సిబ్బంది, ఆర్గనైజింగ్ టీంని, రిఫరీలను అభినందించారు.

ఉపకారవేతనాలు అందజేత

(మొదటిపేజీ తరువాయి) వెంకటేశ్వర్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, గూడూరి సత్యనారాయణ, ప్రముఖ సినీ నటులు ప్రకాశం జిల్లా వాసి కోట ఆది, సూరపనేని స్వరూప రాణి, మందలపు జగదీష్, గుమ్మడి రామకృష్ణ, ఆనుమోలు వెంకయ్య చౌదరి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంగం వ్యవస్థాపక అధ్యక్షులు కామేపల్లి సీతారామయ్య,, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, వన్ కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కన్వీనర్ కాట్రాగడ్డ రఘు, అబ్బూరి నవీన్, పావులూరి బాపయ్య చౌదరి, కంచర్ల వెంకటనారాయణ, గాడ్లపాటి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధులు రావుల పద్మజ, కోటపాటి కాశి రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు వడ్డెపూడి వెంకట సుజాత, యూత్ అధ్యక్షులు దుగ్గినేని వెంకటరావు, అంగలకుర్తి నరసింహారావు, గోగినేని శ్రీను, నంబూరి శ్రీరాములు, విద్యాసంస్థల అధినేత శ్రీ ప్రతిభ వెంకటేశ్వర్లు, శ్రీ హర్షిని విద్యా సంస్థలు అధినేత గోరంట్ల రవికుమార్, విద్యా సంస్థల అధినేత నిడమానూరి నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు గోగినేని కిషోర్, పోతినేని శ్రీనివాసరావు, కనక మేడల శ్రీనివాస చక్రవర్తి, సూరపనేని వెంకట కృష్ణారావు, కోట్ల రాధాకృష్ణమూర్తి, ఆర్ 24 ఛానల్ అధినేత మండవ రమ పాల్గొన్నారు.

శ్రీనారాయణ స్వామి దేవస్థానంలో పూజలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం నందు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయము స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేకోత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్య నిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం తదుపరి మహా నైవేద్యాంతో ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామివారికి సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకునేందుకు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి పూజల అందించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు దేవస్థానంలో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ముదుమాల నారాయణరెడ్డి,భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ఘనంగా పొంగళ్లు

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండల కేంద్రమైన సిఎస్పురం లోని దర్శి గుంటపేట రోడ్డులో వెలసిన పుణ్యక్షేత్రమైన శ్రీ గంగమ్మ తల్లికి ఘనంగా నెల పొంగళ్ళ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు ఏర్పాట్లు చేసుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి మంగళ వాయిద్యాల మధ్య గంగమ్మ తల్లికి పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు నెలపొంగళ్ళ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సమన్వయముతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వెంకటలక్ష్మీ మృతికి 'దద్దాల' సంతాపం

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాచవరం వద్ద శనివారం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో మరణించిన పోలక వెంకటలక్ష్మీ భౌతికయాని ఆదివారం స్థానిక గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి నివాళు లర్పించి ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

రోటరీ వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ వొకేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. 2024-25 సంవత్సరంలో వివిధ రంగాలలో నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసి, ప్రజలకు సేవలు అందించిన వారికి రోటరీ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ తల్లా రాజశేఖరరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ తేళ్ల రమేష్ చంద్ర చేతుల మీదుగా అవార్డులు అందించారు. అవార్డులు ప్రకటించిన వడలి రాధాకృష్ణ, సర్విశెట్టి సుబ్బరామయ్య, వితేకల పవన్ కుమార్,పీతా వెంకట సుబ్బారావు, పోటేటి దయాబాబు, కందుల శివకుమారిలను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, మొక్క అందించారు. రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ రోటరీ ప్రపంచ వ్యాప్తంగా పేద ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నదని, మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, కరణం శ్రీనివాస బాబు, గుర్రం రాఘవరావు, మామిడాల శ్రీనివాసరావు, డాక్టర్ ఐ.బాబూరావు, రఘు కుమార్, జాలాది కృష్ణ, ప్రతాప్, చీరాల కృష్ణమూర్తి, శంకరరెడ్డి, హేమంత్ కుమార్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి కృషితో కప్పల వాగు కట్టలు పటిష్టం

యుద్ధ ప్రాతిపదికన కాల్వకట్టల ఆధునుకీకరణ

విశాలాంధ్ర - పర్చూరు : రైతన్నల ఆప్త మిత్రుడు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో గత ఏడాది గండ్లు పడిన కప్పల (మొండి)వాగు కట్టలు యుద్ధ ప్రాతిపదికన పటిష్టం చేస్తున్నారు.గత ఏడాది వర్షాలకు మొండి వాగు కట్టలు తెగిపోవడంతో రైతులు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో ముందస్తుగా ఆధునికరణ పనులకు ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం చుట్టారు.ఆదివారం పనులను ప్రారంభించారు.ద్రోణాదుల నుంచి కారంచేడు మండల పరిధిలోని ఆదిపూడి మీదుగా కారంచేడు శివారు వరకు ప్రవహించే ఈ కాలువమరమ్మతులు చేపట్టారు.ఈ వాగు పరిధిలో కారంచేడు వద్ద సుమారు 1500 ఎకరాల సాగు భూమి ఉంది.వరదల సమయంలో వాగు ఉధృతి పెరిగి కట్టలు తెగుతుండటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సివస్తోంది. గడిచిన వైకాపా పాలనలో కాలువల,వాగుల మరమ్మతులు చేపట్టకపోవటంతో రైతులు రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు.వరదల సమయంలో రైతులు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి స్పందించి మరమ్మత్తులకు ఆదేశించారు.ఎమ్మెల్యే సాంబశివరావు నిర్ణయం పట్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

'యువత పోరు'కు తరలిరండి

- వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య

విశాలాంధ్ర - బాపట్ల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యువత పోరుకు నియోజకవర్గంలోని యువత భారీ ఎత్తున తరలిరావాలని జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున,బాపట్ల వైసిపి కన్వీనర్ కోన రఘుపతి ఆదేశాలు మేరకు సోమవారం ఉదయం 10గంటలకు బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రథం బజార్ వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కూ వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాని బాపట్ల నియోజకవర్గంలోని యువకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సీపీఐ మండల నూతన కార్యవర్గం కృతజ్ఞతలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సీపీఐ సంతమాగులూరు మండల నూతన కార్యవర్గం కొలువుదీరింది. ఆదివారం కొత్త నాయకత్వం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి కాలేషాగారి ఖాదర్ బాషా మాట్లాడుతూ ఈనెల 21న కొమ్మాలపాడు వేదికగా జరిగిన సీపీఐ మండల 7వ మహాసభను విజయవంతం చేయడంతో పాటు నూతన నాయకత్వం ఎన్నికకు సహకరించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ ఆహ్వానాన్ని సహృదయంతో స్వీకరించి విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు,మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మండలంలో తిష్టవేసిన అనేక సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ప్రధానంగా కొమ్మాలపాడు, చెన్నుపల్లి, సజ్జాపురం, మక్కెనవారిపాలెం గ్రామాల్లో ఉన్న అగ్రహారం భూములకు పట్టాలు మంజూరు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ పనులు,పారిశుద్ధ్యం నిర్వహణ,శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనులకు బిల్లులు విడుదల చేయాలని, కొత్తగా పనులు కల్పించాలన్నారు. దీంతో పాటు డ్వాక్రా మహిళలకు చెందిన రుణాలు అవకతవకలపై న్యాయ విచారణ జరిపి,నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని కోరారు.ఇత్యాది సమస్యలపై పరిష్కారం చూపకుంటే,భవిష్యత్తులో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మేకల రమణయ్య,సీనియర్ నాయకుడు షేక్ మౌలాలి,రాచూరి వీరాంజనేయులు పాల్గొన్నారు.